# Visit of Prime Minister to Italy and the UK for the G-20 Summit and World Leaders’ Summit of COP-26

October 24, 2021

# జీ-20 సదస్సు మరియు సీఓపీ-26 ప్రపంచ నేతల సదస్సు కోసం ప్రధాన మంత్రి ఇటలీ మరియు యూకే పర్యటన

అక్టోబర్ 24, 2021

1. 16వ జీ-20 సదస్సు అలాగే సీఓపీ-26 ప్రపంచ నేతల సదస్సులో పాల్గొనడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2021 అక్టోబర్ 29 నుంచి 2021 నవంబర్ 2 వరకు ఇటలీలోని రోమ్, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)లోని గ్లాస్గో నగరాల్లో పర్యటించనున్నారు.

2. ఇటలీ ప్రధాన మంత్రి గౌరవనీయ శ్రీ మారియో డ్రాగి ఆహ్వానం మేరకు ప్రధాని 2021 అక్టోబర్ 30-31 తేదీల్లో రోమ్‌లో జరిగే 16వ జీ-20 సదస్సులో  పాల్గొననున్నారు. ఈ సదస్సుకు జీ-20 సభ్య దేశాలు, యూరోపియన్ యూనియన్, అలాగే ఇతర ఆహ్వానిత దేశాలు ఇంకా అంతర్జాతీయ సంస్థలకు చెందిన దేశ/ప్రభుత్వాధినేతలు కూడా హాజరుకానున్నారు.

3. ఇది ప్రధాన మంత్రి హాజరవుతున్న 8వ జీ-20 సదస్సు కానుంది. అంతర్జాతీయ ఆర్థిక సహకారానికి సంబంధించి ఒక ప్రధానమైన ప్రపంచ ఫోరమ్‌గా జీ-20 ఆవిర్భవించింది. భారత్ మొట్టమొదటిసారిగా 2023లో జీ-20 సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఇటలీ అధ్యక్షతన జరగనున్న రాబోయే సదస్సులో ప్రధానమైన థీమ్‌గా ‘ప్రజలు, భూగ్రహం, సుసంపన్నత’ అనే దాన్ని ఎంచుకున్నారు. ప్రధానంగా దృష్టి సారించే అంశాలు ఏమిటంటే.. (i) మహమ్మారి నుంచి రికవరీ అలాగే ప్రపంచ వైద్య నైతిక నియమావళిని బలోపేతం చేయడం, (ii) ఆర్థిక రికవరీ మరియు తిరిగి పూర్వపు స్థాయికి చేరుకోవడం, (iii) వాతావరణ మార్పు మరియు ఇంధన పరివర్తన, అలాగే (iv) సుస్థిర అభివృద్ధి మరియు ఆహార భద్రత.

4. ఇటలీ ప్రధాని గౌరవనీయ శ్రీ మారియో డ్రాగితో సహా పలు ద్వైపాక్షిక సమావేశాల్లో కూడా ప్రధాన మంత్రి పాల్గొంటారు.

5. తదనంతరం ప్రధాని, యూకే ప్రధాన మంత్రి గౌరవనీయ శ్రీ బోరిస్ జాన్సన్ ఆహ్వానం మేరకు వాతావరణ మార్పుపై ఐక్యరాజ్యసమితి కార్యాచరణ ఒడంబడిక (యూఎన్ఎఫ్‌సీసీసీ)కు సంబంధించిన 26వ కాన్ఫరెన్స్

ఆఫ్ పార్టీస్ (సీఓపీ-26) ప్రపంచ నేతల సదస్సుకు హాజరయ్యేందుకు గ్లాస్గోకు పయనమవుతారు. ఇటలీ భాగస్వామ్యంతో యూకే అధ్యక్షతన 2021 అక్టోబర్ 31 నుంచి 2021 నవంబర్ 12 వరకు సీఓపీ-26 నిర్వహించబడుతుంది. సీఓపీ-26కు సంబంధించి అత్యున్నత స్థాయి సమావేశం అయిన ప్రపంచ నేతల సదస్సు (డబ్ల్యూఎల్ఎస్) 2021 నవంబర్ 1-2 తేదీల్లో జరుగుతుంది. ఈ సదస్సుకు 120కి పైగా దేశాలకు చెందిన దేశ/ప్రభుత్వాధినేతలు హాజరుకానున్నారు. వాస్తవానికి 2020లోనే సీఓపీ-26 జరగాల్సి ఉన్నప్పటికీ, కోవిడ్-19 మహమ్మారి దృష్ట్యా దీని 2021 ఏడాదికి వాయిదా వేశారు.

6. వాతావరణ మార్పును ఎదుర్కోవడానికి ప్రపంచానికి అవసరమైన దృఢ సంకల్పాన్ని అలాగే విజన్‌ను యూఎన్ఎఫ్‌సీసీసీ రూపొందిస్తుంది. ఒడంబడికకు సంబంధించి నిర్దిష్ట కాల వవధిలో జరిగే ఈ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (సీఓపీ) అనేది ప్రపంచ వాతావరణ సదస్సులుగా ఆవతరించింది, తద్వారా ఈ సవాళ్లను ఎదుర్కొని ముందుకు వెళ్లడం కోసం అవసరమైన కార్యాచరణను రూపొందించేందుకు అన్ని పక్షాలతో సంప్రదింపులు జరిపేందుకు ఒక అవకాశాన్ని కల్పిస్తోంది. 2015లో పారిస్‌లో జరిగిన సీఓపీ-21కు ప్రధాన మంత్రి హాజరయ్యారు, అప్పుడే పారిస్ ఒప్పందం అనేది ఖరారైంది అలాగే ఆ తదుపరి సంవత్సరం నుంచి ఇది అమల్లోకి వచ్చింది. సీఓపీ-26లో, పారిస్ ఒప్పంద అమలు మార్గదర్శకాలను పూర్తి చేయడాన్ని సాకారం చేయడం; క్లైమేట్ ఫైనాన్స్‌కు సంబంధించి నిధులను సమీకరించడం; క్లైమేట్ అడాప్టేషన్, సాంకేతికత అభివృద్ధి మరియు బదలాయింపు బలోపేతానికి చర్యలు; అలాగే ప్రపంచ భూతాపోన్నతి పెరుగుదలకు అడ్డుకట్ట వేయడానికి సంబంధించిన పారిస్ ఒప్పంద లక్ష్యాలను సాధించే దిశగా పయనించేందుకు అన్ని పక్షాలు కృషి చేయనున్నాయి.

7. సీఓపీ-26 సందర్భంగా ప్రధాన మంత్రి అనేక ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొంటారు. ఇందులో యూకే ప్రధాని గౌరవనీయ శ్రీ బోరిస్ జాన్సన్‌తో సమావేశం కూడా చోటుచేసుకుంటుంది.

**న్యూఢిల్లీ**

**అక్టోబర్ 24, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.